## క్లుప్తంగా

### మున్సిపల్ కమిషనర్‌గా నాగరాజు



కోస్గి: మున్సిపల్ కమిషనర్‌గా నాగరాజు ఆదివారం బాధ్యతలు తీసుకున్నారు. ఇక్కడ పని చేసిన కమిషనర్ శశిధర్ ఆత్మకూర్ మున్సిపల్ కమిషనర్‌గా బదిలీ కావడంతో ఆత్మకూర్ మున్సిపల్ కమిషనర్‌గా పని చేస్తున్న నాగరాజును కోస్గికి బదిలీ చేశారు. ఆదివారం నూతన కమిషనర్‌గా నాగరాజు విధుల్లో చేరారు. ఈ మేరకు.. ఆయన మాట్లాడారు.. ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు తనవంతు కృషిచేస్తానని తెలిపారు.

### ఘనంగా బాలికా దినోత్సవం



నారాయణపేట రూరల్: మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖతో కలిసి జిల్లా మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని బాలసదనంలో అంతర్జాతీయ బాలికా దినోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా మహిళా సాధికారత కేంద్రం జెండర్ స్పెషలిస్ట్ నర్సింహులు హాజరై బాలికా దినోత్సవ ప్రత్యేకతను వివరించారు. బాలికలు ఉన్నత విద్యను అభ్యసించాలని, అన్ని రంగాల్లో రానిస్తూ బాలికా సాధికారత సాధించాలన్నారు. అనంతరం మిఠాయిలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో బాలసదనం ఇన్‌చార్జి నిహారిక, బాల సదనం సిబ్బంది లలిత, పుష్ప తదితరులు పాల్గొన్నారు.

### నేడు ఆర్‌ఎస్‌ఎస్ శత వసంతాల సంబరాలు

నారాయణపేట రూరల్: జిల్లా కేంద్రంలో సోమవారం రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ (ఆర్‌ఎస్‌ఎస్) శత వసంతాల సంబరాలు నిర్వహిస్తున్నట్లు మరాఠి వెంకట్ రాములు తెలిపారు. హిందువుల్లో జాగృతం తెచ్చి దేశభక్తిని పెంపొందించేలా పనిచేస్తూ సంఘ్ వంద ఏళ్లుగా కృషి చేస్తుందన్నారు. పట్టణంలో పళ్ల ఆంజనేయస్వామి ఆలయం నుంచి సాయంత్రం 4 గంటలకు స్వయం సేవకులు పూర్తి గణవేష్‌తో పథా సంచలన్ ఉంటుందని తెలిపారు. ఈ సభకు ముఖ్యఅతిథిగా డాక్టర్ వై.మల్లికార్జున్ పాల్గొంటారని తెలిపారు. ఈ సంబరాల్లో హిందూ బంధువులందరు పాల్గొనాలని కోరారు.

### సాయిబాబాకు నివాళి



మక్తల్: ప్రజల పక్షపాతి సాయిబాబా మృతి చెందడంపై ఆదివారం దళిత ప్రజా సంఘాల ఆధ్వర్యంలో అంబేడ్కర్ చౌరస్తాలో ప్రొఫెసర్ సాయిబాబాకు ఘన నివాళులర్పించారు. ఈమేరకు.. పలు వక్తలు మాట్లాడారు.. ఆయన మృతి తీరని లోటని ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో డీటీఎఫ్ జిల్లా కార్యదర్శి సూర్యచంద్ర, కృష్ణ, పృద్వీరాజ్, బుటో, కన్వీనర్ డి. చంద్రశేఖర్, దత్తత్రేయ, లింగన్న, విజయ్‌కుమార్, రాములు, వెంకటేష్, హైమవతి, మౌనిక, బండారి కృష్ణ, పరంజ్యోతి, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

### దర్గా ఉత్సవాలకు బందోబస్తు

నారాయణపేట: జిల్లా కేంద్రంలోని తఖి బాబా దర్గా ఉర్సు ఉత్సవాలు ఆదివారం నుంచి 16వరకు కొనసాగుతున్నందున అక్కడ ఏర్పాటుచేసిన బందోబస్తును ఎస్‌ఐ వెంకటేశ్వర్లు పరిశీలించారు. దర్గా వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా అవసరమైన బందోబస్తు, ట్రాఫిక్ డైవర్షన్ ఏర్పాటు చేయడం జరుగుతుందని, ఉర్సు ఉత్సవాలు శాంతియుతంగా జరుపుకోవాలని మత పెద్దలకు సూచించారు.

### పుర కమిషనర్‌గా శశిధర్

ఆత్మకూర్: ఆత్మకూర్ మున్సిపాలిటీ కమిషనర్‌గా చికినే శశిధర్ ఆదివారం సాయంత్రం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ కమిషనర్ పని చేస్తున్న నాగరాజు కోస్గికి బదిలీపై వెళ్లారు. దీంతో కోస్గిలో విధులు నిర్వహిస్తున్న శశిధర్ ఆత్మకూర్‌కు వచ్చారు. పురపాలిక మండలి సభ్యులు, సిబ్బంది స్వాగతం పలికారు.

### పిడుగుపాటుతో ఆవు మృతి

దేవరకద్ర: గుడిబండ గ్రామంలో ఆదివారం సాయంత్రం పిడుగు పడి ఆవు మృతి చెందిన ఘటన చోటుచేసుకుంది. సాయంత్రం ఉరుములు మెరుపులతో పాటు వర్షం కురిసిన సమయంలో ఘటన చోటు చేసుకుందని బాధితరైతు, మాజీ సర్పంచ్ కొండారెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. పిడుగుపాటుతో ఆవు అక్కడికక్కడే మృతి చెందిందని వాపోయారు.



మక్తల్‌లో జమ్మికి పూజలు చేస్తున్న ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి



నారాయణపేటలో నిమజ్జన శోభాయాత్రలో



కున్నిలో..



నర్వలో..



ధన్వాడ మండలం బీసీ కాలనీలో

# ఘనంగా విజయ దశమి ఉత్సవాలు

ఆలయాల్లో ప్రత్యేక పూజలు



మాగనూర్‌లో..



కోస్గిలో మైదానంలో భారీ రావణాసురిడి బొమ్మ దహనం



మరికల్‌లో..

సాక్షి, నెట్‌వర్క్: జిల్లా వ్యాప్తంగా శనివారం దసరా వేడుకలు ఘనంగా కొనసాగాయి. పట్టణంలోని వివిధ ఆలయాలతోపాటు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రత్యేక అలంకరణ చేశారు. భక్తులు పెద్ద ఎత్తున హాజరై దర్శించుకున్నారు. అంతకుముందు విజయదశమిని పురస్కరించుకుని షమీ వృక్షానికి పూజలు చేసి జమ్మికులను ఇంటికి తీసుకుని వెళ్లి సాయంత్రం వేళలో ఒకరికొకరు పంచుకుని శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

■ నారాయణపేట పట్టణంలోని దుర్గమ్మ తల్లిని వైభవంగా ఊరేగిస్తూ గంగమ్మ ఒడికి చేర్చారు. శనివారం ప్రత్యేక వాహనంలో అలంకరించి ప్రధాన రహదారిలో శోభాయాత్ర నిర్వహించారు. ర్యాలీలో పెద్ద ఎత్తున మహిళలు, యువకులు, భక్తులు హాజరయ్యారు. అనంతరం కొండారెడ్డిపల్లి చెరువులో నిమజ్జనం చేశారు.

■ మక్తల్ పట్టణంలోని ఆదివారం ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి పడమటి అంజనేయస్వామి ఆలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం జమ్మి ఆకు పెట్టుకుని ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. అదేవిధంగా ఆలయాల్లో మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి పూజలు చేసి మొక్కుల చెల్లించుకున్నారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి, జెడ్పీ మాజీ చైర్మన్ వనజమ్మ, బీఆర్‌ఎస్ సభ్యుడు శ్రీనివాస్‌గుప్తా, మాజీ ఎంపీపీ కొండయ్య, చంద్రకాంత్‌గౌడ్, మున్సిపల్ చైర్‌పర్సన్ పావనీ, వివిధ పార్టీలకు చెందిన నాయకులు గోపాల్‌రెడ్డి, కర్ని‌స్వామి, కావాలి వెంకటేష్, భాస్కర్‌రెడ్డి, భీంరెడ్డి పాల్గొన్నారు.

■ మాగనూర్‌లో శ్రీ లక్ష్మినర్సింహాస్వామి ఆలయంలో మొదటిసారిగా రావణ దాహనం నిర్వహించారు. అంతకుముందు జమ్మిచెట్టుకు ప్రత్యేక పూజలు చేశారు. ఈ మేరకు.. కుల, మతాలకు అతీతంగా సోదర భావంతో మెలగాలని శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

■ మద్దూరు మండల కేంద్రంలోని పంచాయతీ కార్యాలయం వద్ద అన్ని యువజన సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన దుర్గమాత పండపం వద్ద భారీస్థాయిలో యువత, మహిళలు నృత్యాలు చేశారు. ఆదివారం తెల్లవారు జమునా స్థానిక కాచేరువలో దుర్గమాతను నిమజ్జనం చేశారు. అలాగే రెనివట్లలో కృష్ణదేవాలయం వద్ద ఏర్పాటుచేసినా దుర్గమాతా నిమజ్జనం సందర్భంగా భారీస్థాయిలో మహిళలు ఆడిపాడారు.

**ఘట్టాల నిమజ్జనం**

మద్దూరులోని క్షత్రియ సమాజం ఆధ్వర్యంలో నవరాత్రి ఉత్సవాల సందర్భంగా వారి ఇళ్లలో ప్రతిష్ఠించిన ఘట్టాలను దసర పండగను పుస్కరించుకొని ఊరేగింపుగా మేళతాళాల మధ్య నిమజ్జనానికి తరలించారు.

■ మరికల్‌లో యువక మండలి ఆధ్వర్యంలో బస్టాండ్ ఎదుట రామ్‌లీల మైదానంలో రావణ దాహనం చేశారు.

■ కోస్గి పట్టణంతోపాటు ఆయా గ్రామాల్లో శనివారం సాయంత్రం దసరా వేడులను ఘనంగా నిర్వహించారు. ఈమేరకు.. ప్రజలు దసరా వేడుకలను పురస్కరించుకుని జమ్మిచెట్టుకు ప్రత్యేక పూజలు చేశారు. జమ్మి ఆకు పెట్టుకుని ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు దసర పండగ విశిష్ఠతను వివరించారు.

■ కృష్ణా మండలంలోని గుడెబల్లూర్‌లో లక్ష్మీ వెంకటేశ్వర ఆలయం వద్ద ఉన్న జమ్మి చెట్టుకు పూజలు చేశారు. కారక్యక్రమంలో ఆయా గ్రామాల మాజీ సర్పంచులు,మాజీఎంపీటీసీ సభ్యులు,మిగితా ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



ఊట్కూర్‌లో..

■ ఊట్కూరులో గ్రామంలోని ప్రధాన కూడలీలలో నవరాత్రి ఉత్సవాల సందర్భంగా భవాని మాత విగ్రహాన్ని ప్రతిష్ఠించి నిత్యం పూజా కార్యక్రమాలు చేపట్టారు. మక్తల్ మండలంలోని పసుపుల వద్ద భవాని మాత విగ్రహాన్ని ఆదివారం కృష్ణానదిలో నిమజ్జనం కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో భక్తులు బాలప్ప, నరేష్, రఘు, ఆంజనేయులు, శ్రీను, అశోక్ పాల్గొన్నారు.



మాగనూర్‌లో..





నారాయణపేట కోలాటం ఆడుతున్న మహిళలు



మరికల్‌లో పూజలు చేయిస్తున్న బ్రాహ్మణులు



దామరగిద్దలో..

## సేవతోనే సమాజంలో గుర్తింపు



విద్యార్థులకు మెమోంటోను అందజేస్తున్న బీకేఆర్ ఫౌండేషన్ చైర్మన్ బాలకృష్ణారెడ్డి

మక్తల్: సమాజ సేవ చేస్తే గుర్తింపు తప్పనిసరిగా వస్తుందని నేరడుగోమ్ పీఠాధిపతి సిద్ధలింగేశ్వర మహాస్వామి అన్నారు. ఆదివారం పట్టణంలోని బీకేఆర్ ఫౌండేషన్ చైర్మన్, నియోజకవర్గ కాంగ్రెస్ నాయకుడు బాలకృష్ణారెడ్డి పదోతరగతిలో 10/10 జీపీఏ సాధించిన పలు విద్యార్థులకు పది తులాల వెండి, మెమోంటోను పీఠాధిపతి సిద్ధలింగేశ్వర మహాస్వామి చేతులమీదగా అందజేశారు. ఈ మేరకు వారు మాట్లాడుతూ.. నియోజకవర్గంలోని వివిధ కార్యక్రమాల కోసం పేదవారికి అండగా ఉంటూ పలు సమస్యలను పరిష్కరించనున్నట్లు తెలిపారు. విద్యార్థుల కోసం మోటివేషన్ క్లాసులను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. అనంతరం విద్యార్థుల తల్లిదండ్రులు ఆయనను శాలువాతో సన్మానం చేశారు. మాజీ జెడ్పీటీసీ లక్ష్మారెడ్డి, రిటైర్డ్ టీచర్ సాయిరెడ్డి, పీఈటీ డీఎస్ఓ వెంకటేష్‌శెట్టి, మాజీ జెడ్పీవైస్ చైర్మన్ నింగిరెడ్డి, సూర్యనారాయణ, బాల్‌రాంరెడ్డి, ఎమ్మెల్యే తనయుడు అచ్యుత్‌రాం, కొల్ల వెంకటేష్, గణేష్‌కుమార్, రాములు, కావలి తాయప్ప, రవికుమార్ పాల్గొన్నారు.

## విజేతలకు బహుమతుల అందజేత



పేటలో బహుమతులు అందిస్తున్న సుమిత్

నారాయణపేట రూరల్: దసరా పండగ సందర్భంగా స్థానిక సీఎన్ ఆర్ కళాశాల ఆవరణలో బీపీఎల్ 2 క్రికెట్ పోటీలను నిర్వహించారు. ఆదివారం జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో బీసీ కాలనికి చెందిన సిరి జట్టు విజయం సాధించింది. వీరికి కాంగ్రెస్ యువ నాయకులు గందే సుమిత్ రూ.10వేలు నగదు, ట్రోఫీని బహుమతిగా అందించారు. అదేవిధంగా రెండో బహుమతి లోకల్ బాయ్స్ జట్టుకు రూ. 5వేలు ట్రోఫీగా బహుమతి అందించారు. ఈ మేరకు.. అయన మాట్లాడుతూ.. క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని, శారీరక దృఢత్వం కలిగిస్తాయన్నారు. కార్యక్రమంలో శేఖర్, హన్మంతు, రవికుమార్, అఖిలేశ్వర్ రెడ్డి, మహేష్, వినోద్, కిరణ్, శాంత్ వివిధ వార్డు సభ్యులు పాల్గొన్నారు.

దేవరకద్ర: గోపన్‌పల్లిలో దసరా సందర్భంగా రెండు రోజుల పాటు వాలీపోటీలు నిర్వహించారు. గ్రామ నాయకులు సురేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన పోటీల్లో యువకులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఆదివారం జరిగిన ఫైనల్‌లో గెలుపొందిన జట్టుకు రూ. 4116 తో పాటు కప్‌ను సురేందర్‌రెడ్డి చేతుల మీదుగా అందజేశారు. అలాగే రన్నర్ జట్టుకు రూ. 3116 తో పాటు కప్ అందించారు.



దేవరకద్రలో విజేతలకు బహుమతి అందిస్తున్న నాయకులు

### స్నేహితుడి కుటుంబానికి చేయూత

కోయిల్‌కొండ: మండలంలోని ఉన్నతపాఠశాలకు చెందిన (2009–10లో పదో తరగతి) పూర్వ విద్యార్థి.. ఇబ్రహీంనగర్ గ్రామానికి చెందిన కేశవులు కొద్దిరోజుల క్రితం మృతి చెందారు. ఈ క్రమంలో అతడితో పాటు చదువుకున్న స్నేహితులు బాధిత కుటుంబానికి చేయూతనందించారు. ఆదివారం రూ. 78వేలు పోగు చేసి వారికి అందించారు.

### స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ ప్రత్యేక పూజలు

కొత్తకోట రూరల్: పట్టణంలోని కన్యకాపరమేశ్వరి ఆలయంలోని వాసవిమాతకు రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనారెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయానికి వచ్చిన ఆయనకు ఆలయ నిర్వహకులు, అర్చకులు కలిసి అమ్మవారి చిత్రపటాన్ని అందజేసి పూలమాల వేసి శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో విశ్వనాథం వెంకటరమణ, గుంత సురేష్, శ్రీనివాసులు శెట్టి, నరేష్ తదితరులు ఉన్నారు.

### ఉద్యోగాలు సాధించిన యువకులకు సన్మానం

కొత్తకోట రూరల్: మండలంలోని సత్యహళ్లి గ్రామానికి చెందిన కుమ్మరి మనోహర్ ఇటీవల డీఎస్సీలో ఉపాధ్యాయ ఉద్యోగం సాధించాడు. సుక్క భాను బెటాలియన్‌లో కానిస్టేబుల్‌గా ఉద్యోగం సాధించాడు. గ్రామానికి చెందిన ఇద్దరు యువకులు ఉద్యోగాలు సాధించడంతో గ్రామస్తులు వారిని శాలువాలతో సత్కరించి అభినందించారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు పోతురాజు మహేష్, రాందాస్, జాజల తిరుపతయ్య, ఆర్టీసీ ఉద్యోగి సైదులు, కృష్ణ, భరత్, వీరేందర్, భాను, సాయి ఉన్నారు.

### అమ్మవారికి వెండి త్రిశూలం బహూకరణ

కొత్తకోట రూరల్: పట్టణంలోని భవానీ మాతకు పట్టణానికి చెందిన భవానీ, రషీద్ దంపతులు రెండు కిలోల (రూ.2లక్షల విలువైన) వెండి త్రిశూలం ఆలయ అర్చకునికి అందజేశారు. భవానీ, రషీద్ దంపతులు కొన్నేళ్లుగా ఆలయంలో పని చేస్తున్నారు. ఆలయంలో పని చేస్తూ వచ్చిన వేతనంతో అమ్మవారికి వెండి త్రిశూలం అందజేసినట్టు వారు తెలిపారు.

## ఇందిరమ్మ కమిటీలు వారధిలా పనిచేయాలి

నారాయణపేట: రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాల అమలులో భాగంగా ఇందిరమ్మ కమిటీలు వారధిలా పనిచేయాలని కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు ఎండీ సలీం పార్టీ శ్రేణులకు సూచించారు. స్థానిక ఎమ్మెల్యే చిట్టెం పర్ణికారెడ్డి, నియోజకవర్గ ఇన్‌చార్జి కుంభం శివకుమార్ రెడ్డి ఆదేశాల మేరకు ఆదివారం సీవీఆర్ భవన్‌లో పట్టణ స్థాయి కాంగ్రెస్ సమావేశం నిర్వహించారు. ఈ మేరకు.. ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ ఆదేశాల మేరకు అన్ని వార్డులలో ఇందిరమ్మ కమిటీలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఈ కమిటీల ఏర్పాటులో పార్టీ శ్రేణులు భాగస్వామ్యం కావాలని కోరారు. ఈ కమిటీలు ముఖ్యంగా బలహీన వర్గాలకు పక్కా గృహాలు నిర్మించుకునే విధంగా ఇందిరమ్మ ఇండ్ల మంజూరిలో కీలకంగా వ్యవహరిస్తుందన్నారు. లబ్ధిదారుల ఎంపికలో అర్హులు నష్టపోకుండా పూర్తి పారదర్శకంగా ఉండాలని ఉద్దేశంతో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఇందిరమ్మ కమిటీలను ఏర్పాటు చేస్తుందన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ హరినారాయణ భట్టడ్, మార్కెట్ వైస్‌చైర్మన్ కొనంగేరి హన్మంతు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు జి. సుధాకర్, గందే చంద్రకాంత్, సరాఫ్ నాగరాజ్, మనోహర్‌గౌడ్, వకీల్ సంతోష్, లిఖి రఘు కౌన్సిలర్లు మహేష్, అమీరుద్దీన్, మాజీ కౌన్సిలర్లు వినోద్, బోయ రమేష్, మల్లేష్, బండి శివరాంరెడ్డి, బోయ శరణప్ప, సతీష్ గౌడ్, జొన్నల్ శుభాష్, వెంకటయ్య, కృష్ణ, యూసుఫ్ తాజ్, ఎరుకలి వెంకటయ్య, అనిల్, విజయ్ పాల్గొన్నారు.

## అంబేడ్కర్ జీవితం స్ఫూర్తిదాయకం

మహబూబ్‌నగర్ రూరల్: క్రిష్టియన్‌పల్లి శివారులోని మహామాయ గౌతమ బుద్ధ విహార్‌లో ధమ్మచక్ర పరివర్తన్ దివస్ కార్యక్రమాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడారు. ప్రపంచ మేధావి అంబేడ్కర్ అని అన్నారు. ఆయన జీవితం స్ఫూర్తిదాయకమని కొనియాడారు. శాంతి సమానత్వ సందేశాన్ని అందించిన బుద్ధుడి మార్గంలో ప్రతిఒక్కరూ నడవాలని అంబేడ్కర్ బౌద్ధ ధర్మాన్ని స్వీకరించారని గుర్తుచేశారు. నాయకులు ఆది లక్ష్మయ్య, బాలపీర్, సింగిరెడ్డి పరమేశ్వర్, రాయికంటి రాందాస్, వెంకటేష్, నరసింహా, డాక్టర్ ఆది చైతన్య, వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.



ధమ్మచక్ర పరివర్తన్ దివస్‌లో పాల్గొన్న నాయకులు

## వైభవంగా భూలక్ష్మీవేంకటేశ్వరస్వామి కల్యాణం



భూలక్ష్మీవెంకటేశ్వరస్వామి వారికి కల్యాణోత్సవాన్ని నిర్వహిస్తున్న అర్చకులు



స్వామి వారి ఉత్సవ విగ్రహాలను పల్లకీలో ఊరేగిస్తున్న భక్తులు

కొత్తకోట రూరల్: కొత్తకోట సమీపంలోని వెంకటగిరి గుట్టపై ఉన్న ఆలయంలోని భూలక్ష్మీవేంకటేశ్వరస్వామి కల్యాణోత్సవం శనివారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. దసరా పండుగ పురష్కరించుకొని భూలక్ష్మీ వేంకటేశ్వరస్వామి దంపతులను అర్చకులు పట్టు వస్త్రాలతో అలంకరించారు. కల్యాణోత్సవాన్ని కనుల పండువగా చేశారు. భక్తులకు ఆలయ నిర్వహకులు తీర్థ ప్రసాదాలు అందజేయడంతో పాటు అన్నదానం చేశారు. కార్యక్రమంలో అర్చకులు సింగరా ఆచార్యులుతో పాటు ఆలయ నిర్వహకులు, గొల్లబాబు, వేముల శ్రీనివాస్‌రెడ్డి, నరోత్తం రెడ్డి, శ్రీనివాసులుశెట్టి, కురుమూర్తిసాగర్, బాల్ రెడ్డి, రాంబాబురెడ్డి, సతీష్‌కుమార్, భాస్కర్, వెంకట్‌రెడ్డి, శివశంకర్, భక్తులు తదితరులు ఉన్నారు.